సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 22 మార్చి 2025 | పేజీలు 9

## శ్రీవారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి కుటుంబం



**తిరుమల, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తనసతీమణి భువనేశ్వరి, కుమారుడు లోకేష్, కోడలు బ్రహ్మిణి, మనవడు దేవాన్ష్‌తో కలిసి శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా ముఖ్యమంత్రి ఆలయంలోకి ప్రవేశించారు. మహద్వారం వద్దకు చేరుకోగానే టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈఓ జె.శ్యామల రావు, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, అర్చకులు కలిసి ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. ధ్వజస్తంభం వద్ద నమస్కరించిన అనంతరం ఆలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం వకుళమాతను, ఆలయ ప్రదక్షణగా వచ్చి విమాన వేంకటేశ్వరస్వామి, సబేరా, భాష్యకార్ల సన్నిధి, యోగనరసింహ స్వామి వారిని దర్శించుకుని హుండిలో మిగతా 2లో

## జాతరలో అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట పడేనా..!



జూదం... బిళ్లాట.. మద్యం విక్రయాలు... డీఎస్పీ దృష్టి పెట్టాలి

**గూడూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోనే ప్రముఖంగా నిర్వహించే తిరునాళ్లలో ఒకటిగా వినతికెక్కిన తూర్పుకనుపూరు పోలేరమ్మ జాతర దగ్గర పడుతున్న సమయంలో అసాంఘిక శక్తులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. నియోజకవర్గ పరిధి లోని తూర్పుకనుపూరు గ్రామంలో ఈనెల 25 నుంచి 27 వరకు పోలేరమ్మ జాతర నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం ఉగాది ముందు వచ్చే మంగళవారం నిలుపుతో మూడు రోజుల పాటు అత్యంత ప్రతిష్టాత్మకంగా జాతర నిర్వహిస్తారు. ఈ జాతరలో అసాంఘిక కార్యకలాపాలతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. రాష్ట్ర పరిధిలోని నెల్లూరు, ప్రకాశం, రాయలసీమ జిల్లాలతో పాటు తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. ఈ మూడు రోజులు నిర్వహించే జాతరలో అమ్మవారిని దాదాపు 10 లక్షల మందికి పైగా భక్తులు తూర్పుకనుపూరు గ్రామం సందర్శిస్తారంటే అతిశయోక్తి కాదు. అయితే ఇంత భారీ ఎత్తున వచ్చే జాతర గ్రామంలో శాంతి భద్రతలు, అసాంఘిక కార్యకలాపాలు పోలీసులకు సవాల్‌గా పేర్కొనవచ్చు. జాతర నిర్వహణ మొత్తం దేవాదాయ శాఖ చూసుకున్నా పోలీసులకు తలకు మించిన భారంగా పేర్కొనవచ్చు. జాతరకు వచ్చే వివిఐలు, ప్రముఖులకు భద్రత, ప్రొటోకాల్ విధులు, రాకపోకలు నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల నిరోధం వంటి చర్యలతో మూడు రోజుల పాటు తీరిక లేని రాత్రులు గడుపుతారు. దీనికి తోడు జిల్లాతోపాటు ఇతర జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో పోలీసులు సిబ్బంది, అధికారులు బందోబస్తు విధుల్లో పాల్గొనేందుకు వస్తారు. బందోబస్తు వచ్చే వారికి వసతి, సౌకర్యాల కల్పన మిగతా 8లో

### ఎస్వీ అన్నదానం, ఎస్వీ ప్రాణదానం తరహాలో

## వేంకటేశ్వర స్వామి ఆలయాల నిర్మాణం

- దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణం
- శ్రీవారి సేవ మరింత పగడ్బందీగా అమలు
- భక్తులకు నేరుగా అన్నదానం చేస్తే వచ్చే తృప్తి వెలకట్టలేనిది
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



**తిరుమల, మేజర్‌న్యూస్:** టీటీడీలో ఎస్వీ అన్నదానం, ఎస్వీ ప్రాణదానం తరహాలో శ్రీవేంకటేశ్వర ఆలయాల నిర్మాణాలు చేపడుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించారు. తిరుమలలోని పద్మావతీ అతిథి గృహంలో టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈఓ శ్యామల రావు, అడిషనల్ ఈఓ వెంకయ్య చౌదరిలతో శుక్రవారం మీడియా ప్రతినిధులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. మాట్లాడుతూ దేశంలోని అన్ని రాజధానులలో వేంకటేశ్వర స్వామి వారి ఆలయాలను నిర్మించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. మానవ సేవయే మాధవ సేవ అన్నట్లు, గ్రామాల్లోని ఆలయాల్లో ప్రతి ఒక్కరూ సేవ చేయాలన్నారు. శ్రీవారి సేవను మరింత పకడ్బందీగా అమలు చేసేలా ప్రణాళికలు చేపట్టాలని సూచించారు. అమరావతిలో శ్రీనివాసకల్యాణోత్సవం ద్వారా నూతనోత్సాహం, నమ్మకం పెరిగిందన్నారు. శ్రీవారి ఆశీస్సులతో రాజధాని పునఃనిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. టీటీడీలో ఎలాంటి వ్యాపారాత్మక నిర్మాణాలు చేపట్టరాదన్నారు. శ్రీవారి పవిత్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా తిరుమల చేరుకుని శ్రీవారిని దర్శించుకోవడం, అన్నదాన భవనంలో భక్తులకు ఒక రోజు అన్నదానం చేసేలా ఆనవాయితీగా వస్తోందన్నారు. భక్తులకు నేరుగా అన్నదానం చేస్తే వచ్చే తృప్తి వెలకట్టలేనిదన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ద్వారా భావితరాలకు సంస్కారం నేర్పినట్లు అవుతుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభిస్తే, ఈరోజు ఎస్వీ అన్నదానం ట్రస్ట్‌కు భక్తులు రూ.2,200 కోట్లు కార్పస్ ఫండ్ ను డొనేట్ చేశారన్నారు. ఏడు కొండలకు అనుకుని ఉన్న ప్రాంతంలో ఎలాంటి అపవిత్ర కార్యకలాపాలు జరగడానికి వీలు లేకుండా చేస్తామన్నారు. అలిపిరి సమీపంలో ముంతాజ్ హోటల్, ఎమ్మార్, దేవలోక్ ప్రాజెక్టులకు కేటాయించిన భూములను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. దేశ, విదేశాల్లో మిగతా 2లో

## వ్యవసాయ రంగంలో యంత్రాలు గోల్‌మాల్




- విచారణకు ఎనిమిది నెలల క్రితం కూటమి ప్రభుత్వ ఆదేశం
- వ్యవసాయశాఖ అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు
- ఇటీవలే ఆడిట్ పూర్తి.. వివరాలు బహిర్గతంపై గోప్యత
- యథేచ్ఛగా నిబంధనలు ఉల్లంఘించినా చర్యలు శూన్యం
- యూనిట్లకు ఎంపిక చేసిన గ్రూపులోని సభ్యులు ఎవరు
- రాయితీ యంత్రాలు కేటాయించిన దగ్గర నుంచి ఎంత మంది రైతులకు అద్దెకిచ్చారు... వాటి ద్వారా వసూలైన అద్దె మొత్తాలెంత
- యంత్రాలన్నీరైతు సేవా కేంద్రాల్లోనే ఉంటున్నాయా ? లేక అమ్ముకున్నారా ?

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రైతులకు సాంకేతిక సహకారం అందించి ఆధునిక వ్యవసాయంపై మళ్లించడం.. తద్వారా సాగులో నష్టాలను తగ్గించడం.. అలాంటి లక్ష్యాలతో ఉమ్మడి తిరుపతి జిల్లాల్లో రైతులకు రాయితీపై ఆధునిక వ్యవసాయ పరికరాలను ప్రభుత్వం అందిస్తుంది. అయితే గత వైసీపీ హయాంలో తొలుత మూడు సంవత్సరాలు వీటి గురించి పట్టించుకోకుండా మిగతా 8లో

### రక్షిత మంచినీటి సరఫరాపై అధికారులు

## ప్రత్యేక దృష్టి సారించాలి

- క్రమం తప్పకుండా ఓవర్ హెడ్ ట్యాంక్‌లను శుభ్రం చేయాలి
- తాగునీటి పైప్‌లైన్‌లకు మరమ్మత్తులు వెంటనే చేపట్టండి
- చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** రానున్న వేసవి కాలం దృష్ట్యా రక్షిత మంచినీటి సరఫరాపై ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, మున్సిపల్‌శాఖల అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో తాగునీటి సరఫరాకు ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం ముందున్న సందర్భంగా మిగతా 2లో



## లింగమనాయుడుపల్లి చెరువుకట్ట కబ్జా!

పట్టించుకోని అధికారులు 5లో



## రంజాన్ వేళలు



ఇఫ్తార్ : 6.25 (శనివారం)
సెహరి : 5.00 (ఆదివారం)

# ఎస్వీ అన్నదానం, ఎస్వీ ప్రాణదానం తరహాలో వేంకటేశ్వరస్వామి ఆలయాల నిర్మాణం

(మొదటిపేజీ తరువాయి)

శ్రీవారి ఆస్తులు కాపాడేందుకు చర్యలు తీసుకుంటామన్నారు . టిటిడిలో పనిచేస్తున్న ఉద్యోగులు హిందువులే అయ్యుండాలని, అన్యమతస్తులకు మరోచోట ప్రత్యామ్నాయం చూపుతామని తెలిపారు. ఎవరి మత సంస్థల్లో వారే పనిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఏడు కొండలు శ్రీవారి సొంతమని, తిరుమలలో ఎలాంటి అపవిత్ర కార్యాకలపాలు చేయడం, వ్యాపార ధోరణితో చూడడం జరగకూడదన్నారు. తిరుమలలో ఉన్న వ్యక్తులెవ్వరూ అపచారం చేయకూడదని సూచించారు.

## మంత్రి లోకేష్‌కు డాలర్స్ దివాకర్ రెడ్డి వీడ్కోలు



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** సీఎం చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్‌కి వీడ్కోలు పలికిన తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి. శుక్రవారం మంత్రి నారా లోకేష్ తనయుడు దేవన్ష్ పుట్టినరోజు సందర్భంగా శ్రీవారి దర్శనం చేసుకొని తిరుగుపయనంలో రేణిగుంట విమానాశ్ర యానికి చేరుకున్న వీరికి వీడ్కోలు పలికారు.

## మండలంలో ఆధార్ శిబిరాలు



**పిచ్చాటూరు, మేజర్‌న్యూస్:** మండలం కీలపూడి గ్రామంలోని సచివాలయం నందు మార్చి 22 తేదీన డిజిటల్ అసిస్టెంట్ జ్యోతి కుమార్ గారు ఆధ్వ ర్యంలో ఆధార్ శిబిరం నిర్వహించబడును. కావున కీళపూడి గ్రామ ప్రజలు ఆధార్ కార్డులో ఏమైన తప్పులు సమస్యలు ఉంటే అనగా పేరు, ఫోన్ నంబర్, చిరునామా, వేలిముద్రలు మొదలగు అంశాలు పరిష్కారం చేసుకోవచ్చని డిజిటల్ అసిస్టెంట్ జ్యోతి కుమార్ తెలిపారు. ఈ అవకాశాన్ని కీళపూడి పంచాయతీ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు డి.పద్మనాభరాజు తెలియజేశారు.

## ఫ్రూట్ కవర్స్‌వాడి నాణ్యతను పెంచుకోండి



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మామిడిలో టేబుల్ రకాలయిన బేనిషా, మల్లిక, రసాలు , పెద్ద నీలం, నీలం, ఖాదర్, హిమాయత్ పసంద్, కలర్ తోతాపురి రకాలకు ఫ్రూట్ కవర్స్ కట్టే సంప్రదాయాన్ని కొనసాగించి కాయ నాణ్యత పెంచుకోవాలని మండల ఉద్యాన అధికారణి శైలజ తెలిపారు. ఈ పద్ధతిని కాలానుగుణంగా మామిడి రైతులు అనుసరించాలని చంద్రగిరి మండల ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ తెలిపారు. ఫ్రూట్ కవర్స్ వాడటం వలన కాయ దశలో మామిడిని ఆశించే మంగు, టెంక పురుగు, ముడ్డి పుచ్చు పురుగు, పండు ఈగ, తెగుళ్ళు,ఎండ తీవ్రత మరియు వడగండ్ల వాన నుండి కాయలను కాపాడుకోవచ్చని, ఈ ఫ్రూట్ కవర్ కట్టిన కాయ ధర మార్కెట్ ధర కంటే ఎక్కువ ధర లేదా రెట్టింపు ధరకు అమ్మవచ్చని తెలిపారు. ఫ్రూట్ కవర్స్‌ను కాయ కోడి గుడ్డు పరిమాణంలో ఉన్నపుడు కట్టాలని, కట్టిన 50 రోజుల తరువాత కాయలని కోయవలసి ఉంటుందన్నారు. ఈ విధంగా కవర్ కట్టిన కాయలు ఎక్కువ రోజులు పాడవకుండా నిల్వ కూడా ఉంటాయి. కాయ పరిమాణాన్ని బట్టి 4 రకాల ఫ్రూట్ కవర్ సైజ్ లు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వం రైతులను ప్రోత్సహించడానికి ఉద్యాన శాఖ ద్వారా ఒక ఎకరాకు 4000 రూపాయలు గరిష్టంగా 2.5 ఎకరాకు 10000 రూపాయలు రాయితీ కూడా ఇస్తుందనీ, ఆసక్తి గల రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని ఉద్యాన అధికారిణి శైలజ తెలిపారు. ఈ శుక్రవారం తొండవాడ గ్రామానికి చెందిన రైతు వెంకట్రామిరెడ్డి మామిడి తోటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలు లత, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రూ.76వేలు హుండీ ఆదాయం

**చౌడేపల్లిరూరల్, మేజర్‌న్యూస్:** స్థానిక మృత్యుంజయశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన హుండీ లెక్కింపులో రూ 76265లు ఆదాయంగా సమకూరినట్లు పుంగనూరు గ్రూప్ టెంపుల్స్ ఈవో కమలాకర్ తెలిపారు ఆలయంలో 90 రోజులకు గాను హుండీ లెక్కింపు నిర్వహించగా ఇంత మొత్తం నదులను భక్తులు స్వామి వారికి కానుకలుగా అందించా రన్నారు. ఈ కార్యక్ర మంలో అర్చకులు శివ కుమార్ స్వామి మహేష్ పరకామణి సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి కుటుంబం







(మొదటిపేజీ తరువాయి)

కానుకలు సమర్పించారు. శ్రీవారిని దర్శించుకున్న ముఖ్యమంత్రికి స్వామివారి శేష వస్త్రాన్ని అందించారు. తరువాత రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రివర్యులకు శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటం, విశ్వావసు నామ సంవత్సర పంచాంగం, డైరీ, క్యాలెండర్, అగరబత్తులు, పంచగవ్య ఉత్పత్తులను చైర్మన్, ఈవోలు అందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు , జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# రక్షిత మంచినీటి సరఫరాపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

(మొదటిపేజీ తరువాయి)

తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఇందులో భాగంగా ఓవర్ హెడ్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని, ఈ ప్రక్రియను మండల స్పెషల్ ఆఫీసర్లు పర్యవేక్షించాలన్నారు. దీనితో పాటు బహిరంగ మల మూత్ర విసర్జన జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మండలంలో పంచాయతీరాజ్ ఏఈ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు



సమన్వయంతో పంచాయతీ సెక్రెటరీలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌ల సహాయంతో ఓవర్ హెడ్ ట్యాంక్‌లను పరిశుభ్రంగా ఉంచాలని, బహిరంగ మల మూత్ర విసర్జనపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మార్చి నెల ఆఖరు లోపు ఓవర్ హెడ్ ట్యాంక్‌లను శుభ్రం చేయాలని, ఈ కార్యక్రమాన్ని రానున్న మూడు నెలలు పాటు క్రమం తప్పకుండా కొనసాగించాలని, పరిశుభ్రం చేసిన అనంతరం జియో ట్యాగింగ్‌తో ఫోటోలు సమర్పించాలన్నారు. తాగునీటి సరఫరా అయ్యే పైప్‌లు మరమ్మత్తులకు గురి అయితే మురుగు నీరు కలసి కలుషితం అయ్యి వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున వెంటనే మరమ్మత్తులు చేపట్టాలన్నారు. జిల్లాలో గత 15 రోజుల వ్యవధిలో 308 చేతి పంపులు మరమ్మత్తులకు గురైనట్లు గుర్తించగా 233 చేతి పంపులను సరిచేశామని, 190 పైప్ లైన్ లీకేజిలను గుర్తించి మొత్తం అన్ని పైప్‌లకు మరమ్మత్తులు చేపట్టామని, 225 పంపు సెట్ లు మరమ్మత్తులను గుర్తించి 221 పంపు సెట్‌లకు మరమ్మత్తులు చేపట్టామన్నారు. ట్రాన్స్పోర్టేషన్ ద్వారా 4, టై అప్ ద్వారా 3 హ్యాబిటేషన్ లకు నీటి సరఫరా చేపట్టామన్నారు. ఈ సమావేశానికి జడ్పీ సీఈఓ రవికుమార్ నాయుడు, డిపిఓ సుధాకర్ రావ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఇతర సంబంధిత అధికారులు హాజరయ్యారు.

## అద్దెల వసూళ్లపై విచారణ చేపడుతున్నాం

### మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా

### విచారణలో బిల్ కలెక్టర్ అవకతవకలకు పాల్పడినట్లు గుర్తిస్తే శాఖపరమైన చర్యలు చేపడుతాం



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట మున్సిపాలిటీకి సంబంధించిన దుకాణాల అద్దెల వసూళ్లలో అవకతవకలు చోటు చేసుకున్నాయన్న ఫిర్యాదులు వచ్చిన నేపథ్యం లో విచారణ చేపడుతున్నామని మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా తెలియజేశారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల పలు దుకాణాలకు అద్దెలు చెల్లించన క్రమంలో తాళాలు వేయడం జరిగిందని అయితే పలువురు దుకాణ దారులు తాము దుకాణాల అద్దెలను బిల్ కలెక్టర్‌కు చెల్లించామని ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు పూర్తి స్థాయిలో విచారణలో ఏమైన అవకతవకలు చోటు చేసుకన్నట్లు గుర్తిస్తే సంబంధిత బిల్ కలెక్టర్‌పై శాఖ పరమైన చర్యలు తప్పవని తెలియజేశారు.

## సీఎంని కలసిన ఎమ్మెల్యే కోనేటి



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మర్యాద పూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుమనవడు నారా దేవాన్ష్ జన్మదినాన్ని పురస్కరించుకొని సీఎం శుక్రవారం కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకుని తిరుగు పయనంలో భాగంగా రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. అప్పటికే విమానాశ్రయంలో వేచి ఉన్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను కలుసుకొని అభివాదం చేస్తూ ఘనంగా వీడ్కోలు పలికారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**గూడూరు, మేజర్‌న్యూస్:** రైతులకు గిట్టుబాటు ధర కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ఆదేశాలతో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్నట్లు సహకార సంఘం సిఇఓ రామా నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం చిల్లకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ధాన్యం కొనుగోలు కేంద్రము ప్రారంభించారు. ప్రభుత్వ ఆదేశానుసారం సహకార సంఘం, రైతు సేవ కేంద్రం ఉమ్మడిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తాయన్నారు. మండలంలోని రైతులందరూ తమ ధాన్యంను గిట్టుబాటు ధరకు అమ్ము కోవలసినదిగా మండల వ్యవసాయ అధికారి భవాని తెలియజేశారు. సన్న రకాలైన ఏ గ్రేడ్ రకం ధాన్యం ధర రూ.19720లు వరకు రైతులకు వస్తుందన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమంనకు నాయకులు యదనపర్తి శ్రీనివాసులురెడ్డి, రైతు సేవా కేంద్రం సిబ్బంది సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## సాంకేతిక సదస్సు గోడ పత్రిక ఆవిష్కరణ

**కోట, మేజర్‌న్యూస్:** మండలం విద్యానగర్‌లోని ఎన్. బి.కే.ఆర్..ఇంజనీరింగ్ కళాశాలలలో ఏప్రిల్ 3వ తేదిన ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో ఇన్స్పిరాన్-2025 జాతీయ సదస్సు నిర్వహిస్తునట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సదస్సుకు సంబందించిన పోస్టర్‌ను శుక్రవారం విజయ కుమార్ రెడ్డితో పాటు ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ ఎస్. సురేష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సదస్సులో పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్-పోలలో ఉత్తమమైన ఆవిష్కరణలలో పాల్గొన్న విద్యార్థులకు నగదు బహుమతులతో పటు షీల్డ్‌లు, మెమొంటోలోతో సత్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమములో ప్రోగ్రామ్ కన్వీనర్ డాక్టర్ ఐ.ప్రభాకర్ రెడ్డి, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు డాక్టర్ యం. శంకరయ్య, వి.పార్ధసారధి, స్టూడెంట్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



## ఆర్ఐ శ్రావణ్ కుమార్ మృతి

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** చిట్టమూరు రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న డి శ్రావణ్ కుమార్ శుక్రవారం ఉదయం మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నెల్లూరులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శుక్రవారం వేకుజామున మృతి చెందారని బంధువులు, స్థానికులు తెలిపారు. ఆర్ఐ శ్రావణ్ కుమార్ మృతదేహానికి స్థానిక తహసిల్దార్ సతీష్‌కుమార్, చిట్టమూరు, పెళ్లకూరు డీటీలు విజయలక్ష్మి, యువరాజ్, రీసర్వే డిటి నిరంజన్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్, వీఆర్వోలు, సిబ్బంది బౌతికఖాయానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. శ్రావణ్ అంత్యక్రియలకుగాను రూ.25వేలు నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు.





## మారుతి గ్రామీణ మహోత్సవం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** మారుతి కార్లను పట్టణాలకే కాకుండా గ్రామీణ ప్రాతాలకు కూడా తమ సేవలను అందజేయాలనే ఉద్దేశ్యంతో గ్రామీణ మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం పాకాలలో గ్రామీణ మహోత్సవంను తిరుపతి మారుతికార్ డీలర్ విష్ణు షోరూం వారు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మేనేజర్ వసీం చేతుల మీదుగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ఎస్.రెడ్డప్ప మాట్లాడుతూ కస్టమర్ల దగ్గరకే వారి యొక్క నూతన కార్లను ప్రదర్శించడం, పాతకార్లకు ధర నిర్ణయించడం, టెస్ట్ డ్రైవ్ ఇవ్వడంలాంటివి 21, 22 తేదీల్లో జరుగుతాయన్నారు. ఇక్కడికి వచ్చిన కస్టమర్లకు నూతన, పాత కార్ల మీద ఫైనాన్స్ సదుపాయం ఉందని మేనేజర్ హరినాథ్ తెలిపారు.



## ప్రధానోపాధ్యాయుడు సోమనాథ్ మృతి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండలంలోని చిన్నరామాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమనాథ్ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈయనకు కిడ్నీలు చెడిపోవటంతో గత రెండు సంవత్సరాలుగా డయాలసిస్ చేయించుకుంటూవున్నరు. నాలుగు రోజుల క్రితం ఆరోగ్యం బాగా క్షీణించటంతో సిమ్స్ ఆస్పత్రిలో చేరారు. వైద్యనికి ఆయన శరీరం స్పందించక తుది శ్వాస విడిచారు.స్విమ్స్ ఆసుపత్రి వద్దకు మండల విద్యాశాఖ అధికారిణి లలిత కుమారి, విద్యాశాఖ అధికారి-2 భాస్కర్ బాబు,రంగంపేట సిఆర్‌సి హెచ్‌ఎం మదన్మోహన్, యూటీఎఫ్ నాయకులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు చేరుకుని నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన అంత్యక్రియలు అన్నమయ్య జిల్లాలో స్వగ్రామమైన సుండుపల్లెలో శనివారం ఉదయం 11 గంటలకు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలియజేశారు.



## ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు శాసనసభ్యులు కార్యాలయంలో ఇకపై ప్రతి బుధవారం ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. ఇప్పటివరకు శనివారం వినతులు స్వీకరించేవారు. పార్టీ ఆదేశాల మేరకు ప్రతి బుధవారం మధ్యాహ్నం వరకు ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుంది. మధ్యాహ్నం పైన పార్టీ కార్యకర్తలు నాయకులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పై మార్పులు గమనించి నియోజకవర్గం ప్రజలు బుధవారం లక్ష్మీ నగర్ కాలనీలోని శాసన సభ్యుల వారి కార్యాలయం ప్రజాదర్బార్‌లో వినతి పత్రాలు సమర్పించవచ్చని ఆయన తెలిపారు.





## రైతు సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రికి వినతి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**

కార్వేటినగరం మండలంలో ఉన్న రైతు సమస్యలను పరిష్కరించాలని జిల్లా రైతు అధ్యక్షులు నగలపాటి నాగేశ్వరరాజు అమరావతిలోని రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయంలో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వినతిపత్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న రైతు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు పాల్గొన్నారు.

## సీఎంకి స్వాగతం పలికిన ఎమ్మెల్యే గాలి భాను



**నగరి, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకి రేణిగుంట విమానాశ్ర యంలో నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ స్వాగతం పలికారు.

## గంగ జాతరకు లైటింగ్ ఏర్పాట్లు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో ఈనెల 25, 26వ తేదీల్లో జరుగు సుగుటూరు గంగమ్మ జాతరలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి కరెంటు డీఈ మహేష్. ఆధ్వర్యంలో శుక్రవారం నగిరి ప్యాలెస్ ఆవరణంలో విద్యుత్ దీపాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారు. ఉన్న వాటిని మరమ్మతులు చేశారు. అలాగే ఆలయ పరిసర ప్రాంతాలను పారిశుద్ధ కార్మికులు శుభ్రం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కరెంట్ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## తహసీల్దారుగా బాబు బాధ్యతలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం తహసిల్దారుగా కే.బాబు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.



వెదురుకుప్పం తహసిల్దారు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. రామకుప్పం మండలం తహసిల్దారుగా పనిచేస్తూ బదిలీపై వెదురుకుప్పం మండలంలో తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న రమేష్ బాబును పూతలపట్టు మండలమునకు బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన తహసిల్దారు మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టిని సారించనున్నట్లు పేర్కొన్నారు.

## మహిళా మెడలో చైన్ స్నాచింగ్

**నగరి, మేజర్‌న్యూస్:** సాయంత్రం సుమారు 4.30 గంటలకు గుండ్రాజుకుప్పం (ఏఏడబ్లు)కి చెందిన భార్గవి నగరిపేట నుండి గుండ్రాజ్ కుప్పంకు వెళ్తుండగా ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్ పైన హెల్మెట్‌లు వేసుకొని చైన్ స్నాచింగ్ చేసి సుమారు 2 సవరాలు బంగారు చైన్ తీసుకొని వెళ్ళడం జరిగింది. ఆమె ఫిర్యాదు పైన పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి విక్రమ్ ఇన్స్పెక్టర్ దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు

### సూర్య దినపత్రికకు స్పందన

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ విజయమాంబాపురంలోని ప్రభుత్వ భూమిని రెవిన్యూ అధికారులు హెచ్చరిక బోర్డును శుక్రవారం ఏర్పాటు చేశారు. కార్వేటినగరంలో ఆగని అక్రమాలు గుట్టలు త్రవ్వకాలు సూర్య దినపత్రికలో 19 ప్రచురితం కావడంతో తహసీల్దార్ నాగరాజు స్పందించి ప్రభుత్వ భూములు బోర్డు పెట్టి వీఆర్వోలతో సమీక్ష సమావేశం నిర్వహించి, మండలంలో అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మట్టి తరలిస్తున్న వారి నాటుకుంటే తిరగబడుతున్నారని వీఆర్వోలు తహసీల్దార్ దృష్టికి తెగ అలాంటి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.



## పూతలపట్టు హైస్కూల్లో కనిపించిన పారిశుద్ధ్యం

### – చెత్తలోనే మధ్యాహ్నం భోజనం చేస్తున్న విద్యార్థులు

**పూతలపట్టు మేజర్‌న్యూస్:** పూతలపట్టు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం చేయాలంటే చెట్లు కింద,చెత్తలో నే భోజనం చేయాలని స్థానికులు ఆరోపిస్తున్నారు పూతలపట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 3 తరగతి నుండి 10 తరగతి వరకు సుమారు 600 పైగా విద్యార్థిని,విద్యార్థులు చదువుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం పథకం విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటున్నారు విద్యాశాఖ అధికారులు విద్యార్థులకు వసతులు గురించి పట్టించుకోకపోవడం చేత మధ్యాహ్న భోజనం తినే విద్యార్థులకు ఎండకి ఎండుతూ , చెట్లు కింద, చెత్తలో కూర్చొని చెమటలు కార్చుకుంటూ తింటున్న పరిస్థితి తెలుస్తుంది. జిల్లా కలెక్టర్ వారు స్పందించి పూతలపట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భోజనం చేయడానికి తగును వసతులు కల్పించాలని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.





## బకింగ్‌హామ్ కాలువ పునరుద్ధరణ తూర్పు తీరం అభివృద్ధికి కొత్త దారి

### - జలమార్గాలు అభివృద్ధి చేయండి

### - పార్లమెంటులో తిరుపతి ఎంపీ గురుమూర్తి

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తూర్పు తీరం వెంబడి వాణిజ్య పరంగా శరవేగంగా వృద్ధి చెందు తోంది. ఈ కారణంగా రోడ్డు, రైలు మార్గాల రవాణా రద్దీతో కాలుష్యం విపరీతంగా పెరురుగు తోంది. అలాగే తూర్పు తీరం వెంబడి వాణిజ్య పరంగా శరవేగంగా వృద్ధి చెందుతుండడంతో ఆ రంగానికి ఊతమిచ్చే విధంగా బకింగ్‌హామ్ కాలు వ అభివృద్ధి చేయడం ద్వారా పోర్టులను అనుసం ధానం చేస్తూ జల రవాణా ప్రోత్సహిస్తే తక్కువ రవాణా ఖర్చుతో అన్ని సమస్యలకు పరిష్కారం లబిస్తుంది. స్థానిక మత్స్యకారులు, పరిశ్రమలకు మెరుగైన రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయాలనే ముందు చూపుతో తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి శుక్రవారం మరోసారి పార్లమెంటులో ఈ అంశాన్ని లేవనెత్తారు. ఈ ప్రశ్నకు నౌకా యాన, నౌకాశ్రయాలు, జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్ సమాధానమిచ్చారు. బకింగ్‌హామ్ కాలువ ప్రాధాన్యతను గుర్తిం చామని, ఈ కాలువ మొత్తం 426 కిలోమీటర్ల పొడవు కలిగి ఉంద న్నారు. ఉత్తర భాగం పెదగంజాం నుండి చెన్నై సెంట్రల్ వరకు 316 కిలోమీటర్లు, దక్షిణ భాగం చెన్నై సెంట్రల్ నుండి మరకానం వరకు 110 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉందన్నారు. ఈ కాలువ జాతీయ జలమార్గం-4 (ఎన్.డబ్ల్యూ-4) లో బాగంగా గుర్తించబడిందని తెలిపారు. తీరప్రాంత నగరాలకు మధ్య చవక, పర్యావరణ హితమైన రవాణా మార్గంగా మారుతుందని గుర్తించి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోం దని తెలిపారు. ఇందుకు సంబందించి 2008వ సంవత్సరంలో వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్) సిద్ధం చేశారని అన్నారు. ప్రస్తుతం భారత అంతర్గత జలమార్గాల అథారిటీ దీన్ని ఆధునీకరిస్తోందని తెలియజేశారు. ఈ కాలువలో పర్యాటక, కార్గో రవాణా అవకాశాలను గుర్తించి కాలువ అభివృద్ధికి తమిళనాడు ప్రభుత్వాన్ని అక్రమ ఆక్రమణలు తొలగించాలని కోరామని తెలియజేశారు. 2022-26 కాలానికి రూ. 19.17 కోట్లు నిధులు మంజూరు చేశామని పేర్కొన్నారు.



## గృహ నిర్మాణానికి సంబంధించి యాక్టివ్ బెనిఫిషరీస్‌ను గుర్తించండి

### - వివిధ దశలలో ఉన్న గృహ నిర్మాణాలను పూర్తి చేసే ప్రక్రియను వేగవంతం చేయండి

### - చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరు పేదలకు ప్రతి ఒక్కరికీ స్వంత ఇంటిని నిర్మించి ఇవ్వడంలో భాగంగా ఎస్ సి, ఎస్ టి, బి సి లకు ఇంటి నిర్మాణానికి అందించే అదనపు ఆర్థిక సహాయం ను లబ్ధిదారులకు వివరించి గృహ నిర్మాణాలను పూర్తి చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని హౌసింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా సచివాల యం లోని సమావేశ మందిరంలో గృహ నిర్మాణాల పురోగతి పై మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీఓలు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద చేపట్టిన గృహాలలో వివిధ దశలల్లో ఉన్న గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. గృహ నిర్మాణం చేపట్టి పూర్తి అయ్యే దశలో ఉన్న 6,568 గృహాలను త్వరలో పూర్తి చేయాలన్నారు. అసంపూర్ణంగా ఉన్న గృహాల లబ్ధిదారులను గుర్తించి వారికి ప్రభుత్వం తరఫున ఎస్ సి, ఎస్ టి, బి సి లకు అందిస్తున్న అదనపు ఆర్థిక సహాయంను వివరించాలన్నారు. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 16,406 మంది లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని, వీరిలో 6,388 మందికి సంబంధించి రూ. 9.20 కోట్లు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని, మిగిలిన వారికి పథకం వివరాలను వివరించి ఇంటి నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. దీనితో పాటు సిమెంట్, స్టీల్, తదితరాలను అందించే ఏర్పాట్లుచేయాలన్నారు. ప్రతి మండలంలో ఎంపిడిఓ లు గృహ నిర్మాణాలకు సంబంధించి యాక్టివ్ బెనిఫిషరీ లను గుర్తించాలన్నారు. గృహ నిర్మాణాలకు చేసిన ఖర్చు వివరాలను అందించాలన్నారు. గృహాల సమూహం ఉన్న లే అవుట్ లలో అవసరమైన రోడ్ ల నిర్మాణాలకు సంబంధించి పంచాయతీరాజ్ శాఖ అధికారులు హౌసింగ్ అధికారుల ద్వారా ప్రతిపాదనలు పంపితే వాటిని పరిశీలించి నిధులు మంజూరు చేస్తామన్నారు. ఎస్సి అసెంబ్లీ నియోజకవర్గాలైన పూతలపట్టు, గంగాధర నెల్లూరు నియోజకవర్గా లలో లే అవుట్ ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. గృహ నిర్మా ణాలకు పిఎంఎవై 2.0 కింద అర్హులైన లబ్ధిదారులను గుర్తించాల న్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలైన అంగన్వాడీ భవనాల నిర్మాణంలో భాగంగా కుప్పం, పలమ నేరు, నగరి, పుంగనూరు నియోజకవ ర్గాలలో 175 పనులు మంజూరు కాగా రూ.47 లక్షలతో 162 పనులు పూర్తి చేశామన్నారు. ఈ సమావేశానికి పి డి హౌసింగ్ గోపాల్ నాయక్, మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీఓలు,హౌసింగ్ అధికా రులు తదితరులు పాల్గొన్నారు.





## వీధి వ్యాపారులకు ఇబ్బంది ఉండదు : ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి

### - ఎవరు ఆందోళన చెందొద్దు...అందరికీ ఆమోదయోగ్యంగా చర్యలు

**పలమనేరు, మేజర్ న్యూస్:** వీధి వ్యాపారులకు ఏమాత్రం ఇబ్బంది లేకుండా వారి వ్యాపారం సవ్యంగా జరిగేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పట్టణ ప్రజల కోరిక మేరకు పట్టణంలోని వారపు సంత ప్రాంగణంలో వీధి వ్యాపారాలందరు దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని మున్సిపల్ అధికారులు అక్కడికి తరలించడం జరిగింది. దీంతో స్థానిక శివాలయం, గంగమ్మ గుడి వీధి, సూపర్ బజార్ చుట్టుపక్కల వీధి పై కాయగూరలు వ్యాపారం చేసే వారు శుక్రవారం ఎమ్మెల్యేను కలసి తమ సమస్యను విన్నవించుకున్నారు. అధికారులు ట్రాఫిక్ కు ఇబ్బందులు ఉన్నాయని రైతు బజార్ లోకి పంపడంతో తమకు వ్యాపారాలు జరగడం లేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు. రైతు బజార్ లోనికి వచ్చి కొనుగోలుదారులు కాయగూరలు, పూలు కొనలేరని దాంతో పాటు వస్తువులను రవాణా చేసే వాహనాలు సైతం లోనికి తీసుకెళ్లే పరిస్థితి లేదని తెలిపారు. కాబట్టి గతంలో వలే రోడ్డు పక్కన ట్రాఫిక్ కు ఏమాత్రం ఇబ్బందులు తలెత్తకుండా వ్యాపారాలు చేసుకుంటామని తమకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై అధికారులతో మాట్లాడి అటు పట్టణ ప్రజలకు, వ్యాపారులకు ఇబ్బందులు లేకుండా ఉండేలా అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యాపారులతో పాటు పట్టణ టీడీపీ నాయకులు బి ఆర్ సి కుమార్, గిరి, నాగరాజా,ఖాజా, శ్రీధర్, కోటి, తదితరులు పాల్గొన్నారు.



### పన్నులు చెల్లించండి

## నగర అభివృద్ధికి సహకరించండి

### - కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజలు అన్ని పన్నులు సకాలంలో చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ ఎన్.మౌర్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-2025 సంవత్సరానికి ఇంటి పన్నులు, నీటి పన్నులు, భూగర్భ డ్రైనేజి పన్నులు మరియు ఖాళి జాగా పన్నులు బకాయిలు వున్న యజమానులు మూడు రోజుల్లోపు చెల్లించాలని తెలిపారు. బకాయిలు చెల్లించని యెడల నీటి కొళాయి కనెక్షన్, విద్యుత్ శాఖ వారి ద్వార మీ యొక్క ఇంటి కరెంటు కన్నెక్షన్లు డిస్కనెక్ట్ చేయించబడునని తెలిపారు. ప్రతి ఒక్కరూ సకాలంలో పన్నులు చెల్లించి నగర అభివృద్ధి కి సహకరించాలని కమిషనర్ ఆ ప్రకటనలో ప్రజలను కోరారు.





## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కొరకు నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులు విచ్చేశారు. వారికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే ఘన స్వాగతం పలకడం జరిగింది.

## లోకమాత గంగమ్మకు రాహుకాలభిషేకం

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** బోయకొండ గంగమ్మకు శుక్ర వారం రాహుకాల అభిషేకాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వ హించారు. లోక పరిరక్షణ కుటుంబ సంరక్షణకు రాహు కాల సమయంలో అమ్మవారిని అభిషేకించడం ఆనవా యితీగా వస్తోంది ఉదయాన్నే వేద పండితులు అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అభిషేకము అలంకరణ గావించారు రాహుకాల సమయంలో దంపతుల సమక్షంలో అమ్మవారిని వివిధ జలాలతో అభిషేకించారు ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అర్చక అధికార సిబ్బంది సేవలందించారు.





## రాష్ట్ర ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన డాక్టర్ హరిప్రసాద్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తన మన వడు దేవాన్ష్ జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీ వారి దర్శనార్థం తిరుమల విచ్చేశారు. ఈ సంద ర్భంగా జనసేన పార్టీ పీఏసీ సభ్యుడు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఘనంగా స్వాగతం పలికి పుష్పగుచ్ఛం,శాలువతో సత్కరిం చారు.

## మైనార్టీ సెల్ అధ్యక్షులు పటాన్ ఫరీద్‌కు సన్మానం



శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి మైనారిటీ సెల్ అధ్యక్షుడుగా నియమితులైన పటాన్ ఫరీద్ ఖాన్‌ను మాజీ ఆర్టీసీ స్టేట్ వైస్ చైర్మన్ మిద్దెల హరి తన కార్యాలయంలో ఘనంగా దుస్యాలు వతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మిద్దెల హరి మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ వైస్ ప్రెసిడెంట్ కామి వెంకటేశ్వర్లు వైయస్సార్సీపి పార్టీ నాయకులు జూమ్లేష పాల్గొన్నారు.

## హెరిటేజ్ అధికారులు న్యాయం చేయాలి : ఏజెంట్ రెడ్డెప్ప వేడుకోలు



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** రైతుల నుంచి సేకరించిన పాలకు డబ్బు సక్రమంగా చెల్లించడం లేదని రొంపిచెర్ల మండలం, చెంచమ రెడ్డి గారి పల్లి గ్రామపంచాయతీ, లంకి పల్లె వారి పల్లెకు చెందిన హెరిటేజ్ ఏజెంట్ రెడ్డెప్ప నాయుడు వాపోయారు. ఆయన శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తాను గత 20 సంవత్సరాలుగా హెరిటేజ్ ఏజెంట్ గా పని చేస్తున్నారన్నారు. అయితే ఈనెల 1,2,4,5 తారీఖు లలో పీలేరు హెరిటేజ్ డైరీ వారు 306 లీటర్ల పాలు పోసుకున్నారు. అయితే ఒక రూపాయి కూడా డబ్బు ఇవ్వలేదన్నారు. నాలుగు రోజుల పాల డబ్బులు రైతులకు తన స్వంత డబ్బు రూ.10 వేలు ఇచ్చానని అన్నారు. ఒక లీటరు కు రూ.90 పైసల నుండి ఒక రూపాయి వరకు తనకు వస్తుందన్నారు. దాని కోసం పాలు సేకరించి డైరీకి పంపుతున్నానని అన్నారు. అయితే రూ.10 వేలు ఒకే సారి నష్టం వస్తే తాను ఎలా భరించాలని ప్రశ్నించారు. పాడి రైతుల కష్టాలు తనకు తెలుసన్నారు. అందుకే స్వంత డబ్బు ఇచ్చానని తెలిపారు. హెరిటేజ్ డైరీ వారు పాలపై ఆధారపడి జీవిస్తున్న పాడి రైతులకు అన్యాయం చేయడం తగదన్నారు. వెంటనే హెరిటేజ్ అధికారులు స్పందించి 306 లీటర్ల పాలకు డబ్బును చెల్లించాలని కోరారు.

## అంగన్వాడీలకు పోషన్ బీ పడాయ్ బీ శిక్షణ

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని ముత్తుకూరు ఉన్నత పాఠశాలలో మండలంలోని 40 మంది అంగన్వాడీ కార్యకర్తలకు పోషన్ బి - పడాయ్ బి రెండవ రోజు శిక్షణ నిర్వహించారు. 0 నుంచి 3 సంవత్సరాల పిల్లలకు నవచేతన, 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు అదార్శిల గురించి శిక్షణ మరియు అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఎత్తు, బరువు సరైన పద్ధతి లో కొలచి వారి పోషణ స్థాయిని గుర్తించి, పోషకాహారలోపం వున్న పిల్లల తల్లితండ్రులకు గృహ సందర్శన కార్యక్రమం ఎలా నిర్వహించాలో సూచనలు, సలహాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పిల్లల పోషణ స్థాయిని మెరుగు పరచడానికి అంగన్వాడీ కార్యర్తలకు వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమం సిడిపిఓ ఇందిరా ప్రియదర్శని ఆధ్వర్యంలో సూపర్వైజర్లు శారద, లత లు అంగన్వాడీలకు శిక్షణ తరగతులు నిర్వహించారు.

## బాధ్యతలు చేపట్టిన తహశీల్దారు రమేష్ బాబు



**పూతలపట్టు మేజర్‌న్యూస్:** మండల తాసిల్దారుగా పి రమేష్ బాబు శుక్రవారం పూతలపట్టు తాసిల్దార్ కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. తాసిల్దార్ రమేష్ బాబు వెదురు కుప్పం నుండి పూతలపట్టు తాసిల్దార్ కార్యాలయం కి వచ్చారు... ఈయన విలేకర్లు తో మాట్లాడుతూ తాసిల్దార్ కార్యాలయం కి వచ్చే ప్రతి అర్జీ కలను పరిశీలించి చర్యలు తీసుకుంటాను , పూతలపట్టు మండల ప్రజలకి ఎప్పుడు అందుబాటులో ఉంటాను, గ్రామాలలో రెవిన్యూ సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలి అని తెలిపారు.

## చిన్నారుల్లో సామాజిక అభివృద్ధి ని సాధించాలి



**చౌడపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** చిన్నారులు సామాజిక అభివృద్ధి ని సాధించేలా చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్లు సులోచన రమాదేవిలు అన్నారు స్థానిక ప్రాథమిక పాఠశాల నందు మూడు నుంచి 6 సంవత్సరముల మధ్య గల పిల్లలకు సృజనాత్మకత శరీర పెరుగుదల సామాజిక అభివృద్ధి లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. లో కాస్ట్ లో కాస్ట్ బొమ్మలను తయారీ వంటి వాటిపై రెండవ రోజు శిక్షణలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండలంలోని 66 అంగన్వాడి కేంద్రాలకు చెందిన కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## పీఆర్‌సీ కమిటీ వెంటనే ఏర్పాటు చేయాలి



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఏప్రిల్ నెల 5 వ తేదిన తిరుపతిలో ఐదు జిల్లాల ప్రాంతీయ విద్యా సదస్సుమరియు పోరుబాట సదస్సు జరుగుతుందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం. సోమశేఖర్ నాయుడు పేర్కొన్నారు. స్థానిక యుటిఎఫ్ హెరీమ్‌లో శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ పోరుబాట పోస్టర్ను ఆవిష్కరించారు. యుటిఎఫ్ పోరుబాటలో భాగంగా తిరుపతి కేంద్రంలో ఐదు జిల్లాల విద్యా సదస్సు జరుగుతుందన్నారు. దీనికి రాష్ట్ర యుటిఎఫ్ నాయకత్వం హాజరవుతారని, యుటిఎఫ్ కార్యకర్తలు మండలాల స్థాయిలో సర్వే నిర్వహించి విద్యార్థుల ఎన్రోల్మెంటుకు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి అన్నారు. ప్రభుత్వం తొలి సంతకం చేసిన డీఎస్సీ ని వెంటనే వేయాలని ఈ కార్యక్రమంలో ఆయన పేర్కొన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవి రమణ మాట్లాడుతూ 117 జీవో రద్దు, పాఠశాలల విలీనాలపై ప్రభుత్వం స్పందించాలని పేర్కొన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల 25 వేల కోట్ల రూపాయల బకాయిలను ప్రభుత్వం చెల్లించాలని అన్నారు. పోరుబాటలో భాగంగా తిరుపతి కేంద్రంలో చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుండి ప్రాంతీయ సదస్సుకి పెద్ద ఎత్తున ఉపాధ్యాయుల వచ్చి విజయవంతం చేయాలని ప్రభుత్వం బకాయిలను పెండింగ్‌లో ఉన్న డిఏలను చెల్లించాలని, 12వ పిఆర్సి కమిషన్ను వెంటనే వేయాలని, మధ్యంతర భృతి విడుదల చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం. సోమశేఖర్ నాయుడు, ఎన్ మణి గండన్, నాయకులు పి సుధాకర్ రెడ్డి, కె.రెడ్డెప్ప నాయుడు, ఎస్ రెహనా బేగం, ఎస్ పి బాషా, కే సరిత, డి. ఏకాంబరం,ఎం. పార్థసారథి, పంటపల్లి సురేష్, ఈశ్వర్ మహేంద్ర, జగన్ మోహన్ రెడ్డి, సాధన కుమార్,కె. మోహన్ రెడ్డి, భాను ప్రకాష్, దేవరాజుల నాయుడు, అరుణ్ కుమార్,రాజేష్ కుమార్, పెద్దబ్బరెడ్డి నాగరాజా, చంద్ర మునికృష్ణయ్య, రాజేంద్ర పార్థసారథి, సర్దార్, ఎం ఎన్ శేఖర్, లీలావతి, చిరంజీవి వడివేలు, మునిరత్నం, ప్రభాకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ అటవీ దినోత్సవం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** ప్రపం చ అటవీ దినోత్సవం సందర్భం గా పలమనేరు అటవీ శాఖ కార్యాలయంలో ప్రపంచ అటవీ దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సబ్ డివిజనల్ ఆఫీసర్ వేణుగోపాల్ మాట్లాడుతూ అడవులు మానవుని మనుగడకు ఎంతో అవసరమని కావున ప్రతి ఒక్కరూ అడవులను కాపాడుకోవాలని వన్య మృగాలను వేటాడకూడదని చెప్పారు. చిత్తడి నేలలను గుర్తించి అక్కడి ఆవాసాన్ని పక్షులకు జంతువులకు నివాసయోగ్యంగా మార్చుతామని చెప్పారు. పలమనేరు ఫారెస్ట్ రేంజ్ అధికారి నారాయణ మాట్లాడుతూ కాలవపల్లి దగ్గర కుంకి ఏనుగుల సంరక్షణ కేంద్రాన్ని ఏనుగుల కొరకు నీటి వస తిని ఇతరసౌకర్యాలను ఏర్పరుస్తున్నట్టు చెప్పారు. పలమనేరు ప్రకృతి కన్వీనర్ మల్లిచెట్ల దేవేంద్ర మాట్లాడుతూ... అడవి జంతువులను వేటాడడం మహా పాపమనినేరమని చెప్పారు. భూమాతకు ఊపిరితి త్తులు లాంటి అడవులను కాపాడుకోవాలని కోరారు. పలమనేరు పరిర క్షణ సమితి కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అడవులను కాపాడుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో చివరగా అటవీ శాఖ అధికారులు పర్యావరణ మిత్రులను సన్మానించారు. ఈ కార్యక్ర మంలో ఎఫ్ఎస్ఓలు సుకుమారు, సురేంద్ర, రమేష్, ఫారెస్ట్ సిబ్బంది. పలమనేరు సేవారత్న సీతారామయ్య, గోవింద దివ్య ధామం సిద్దయ్య, సత్య ప్రకాష్, వీరభద్ర గౌడ్, పలమనేరు పరిరక్షణ సభ్యులు, గంగవరం ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న తహశీల్దార్‌కు ఘన సన్మానం



పూతలపట్టు, మేజర్ న్యూస్: పూతలపట్టు తాసిల్దారుగా పనిచేసిన గుర్రప్ప ను చిత్తూర్ కలెక్టరేట్‌కు బదిలీ చేశారు. శుక్రవారం తాసిల్దార్ గుర్రప్పను పూతలపట్టు తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు తాసిల్దార్ రమేష్ బాబు డిప్యూటీ తాసిల్దారులు మునికృష్ణ. కవిత. వీఆర్వోలు. వీఆర్ఏలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం సిబ్బందికి ఫిజియోథెరపీ శిక్షణ తరగతులు

**తడ మేజర్‌న్యూస్:** మండల కార్యాలయం నందు సచివాలయం సిబ్బందికి నెల్లూరు జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ ఆదేశాల మేరకు ఫిజియోథెరపీ శిక్షణ తరగతులను శుక్రవారం ఎంపీడీవో ఎన్ విజయకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ నిజామాబాద్ హాస్పిటల్ నుండి బి రమేష్, ఏ సంతోష్ కుమార్ ఫిజియోథెరపీ డాక్టర్లు హాజరై సచివాలయం సిబ్బందికి శిక్షణను ఇచ్చారు వీరిని మండల అధ్యక్షుడు కెలవి రఘు రెడ్డి శాలవాలు తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.




## జగనన్న కాలనీ పేరుతో ఇచ్చిన ఇంటి పట్టాలకు స్థలం చూపించండి



**నగరి, మేజర్ న్యూస్:** విజయ పురం మండలంలోని కె వి పురం దళితులకు జగనన్న కాలనీ పేరుతో ఇచ్చిన 78 మందికి ఇంటి పట్టాలకు స్థలం చూపించాలని సిపిఐ ఆధ్వ ర్యంలో సోమవారం నగరి ఆర్డీవోని కోరడం జరిగింది. ఈ సందర్భంగా నగరి ఆర్డిఓ నేరుగా గ్రామానికి వచ్చి ఇంటి స్థలాలకు సంబంధించి ఇచ్చి న స్థలాన్ని పరిశీలించి న్యాయం చేస్తా మని హామీ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా శుక్రవారం ఆర్డీవో, విజయపురం ఎమ్మార్వో రెవెన్యూ సిబ్బందితోపాటు వచ్చి స్థల పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించి అనంతరం ఇంటి పట్టాలకు సంబంధించి కచ్చితంగా న్యాయం చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా సిపిఐ నగరి నియో జకవర్గ కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ ఆర్డీవో ఇచ్చినహామీ మేరకు కేవీపురంలో ఇంటి స్థలాలు కేటాయించిన భూమిని పరిశీలిం చారని, వారికి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరి ఆర్డీవో విజయపురం ఎమ్మార్వో, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, విజయపురం మండలం టిడిపి అధ్యక్షులు రమేష్ రాజు సిపిఐ మండల నాయకులు రవి కృష్ణయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

### రక్షిత సాగునీటి పథకం పరిశీలన



**తడ మేజర్‌న్యూస్:** మండల పరిధి లోని మాంబట్టు, గోపాలరెడ్డి పా లెం గ్రామాలలో శుక్రవారం జిల్లా ప్రజా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధి కారి విద్యా రామ రక్షిత సాగ నీటి పథకం స్కీంను పరిశీలిం చారు. వేసవికాలంలో మండలంలో ఉన్న గ్రామాల ప్రజలు తాగునీటి కొరత ఉండకూడదని ఉద్దేశంతో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్ విజయకుమార్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ చంద్రశేఖర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రకాష్, మామట్టు సర్పంచి రమణయ్య, మాజీ సర్పంచ్ వేనాటి రాజారెడ్డి మరియు కాంట్రాక్టర్ శ్రీనివాసులు రెడ్డి ఉన్నారు.

## ఆషా ఆధ్వర్యంలో విద్యా సమాగ్రి పంపిణీ



**రేణిగుంట, మేజర్ న్యూస్:** ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు ఆధ్వర్యంలో శుక్రవారం రేణిగుంట మండలం వెంకటాపురం పంచాయతీ అన్నస్వామి పల్లి జడ్పీ హైస్కూల్లో చదువుతున్న 60 విద్యార్థులకు విద్యా సామగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సునీత గౌడ్ మాట్లాడుతూ ఆషా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందిస్తున్నారని తెలిపారు. అనంతరం జూలియన్ రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అనేక సదుపాయాలను కల్పిస్తావుందని అన్నారు. వారితోపాటు మా వంతు సహాయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమారి, సుహాసిని, నాగమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అలిపిరి వద్ద ముంతాజ్ హోటల్ రద్దుపై బిజెపి హర్షం

- తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచిశ్రీనివాస్



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** అలిపిరి సమీపంలో ముంతాజ్ హోటల్ కి గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఇచ్చిన అనుమతులు రద్దు చేస్తూ ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవడం భారతీయ జనతా పార్టీ స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తుంది. తిరుమలకు ముఖద్వారంగా అలిపిరి మరియు తదితర ప్రాంతాలు వ్యాపార వాణిజ్య కేంద్రాలుగా మారితే పవిత్రతకు, ఆధ్యాత్మికతకు భంగం వాటిల్లుతుంది. గత వైసిపి హయాంలో తిరుమల క్షేత్రాన్ని ఒక వ్యాపార, రాజకీయ క్షేత్రంగా మార్చివేసింది. భవిష్యత్తులో ఇలాంటి అపచారానికి ఆస్కారం కలిగించే విధంగా అధికారులు ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని భారతీయ జనతా పార్టీ కోరుతున్నది.

## సీఎం చందబాబు నాయుడు, మంత్రి లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే ఆదిమూలం

**పిచ్చాటూరు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మర్యాద పూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మనవడు నారా దేవాన్ష్ జన్మదినాన్ని పురస్కరించుకొని సీఎం శుక్రవారం కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకుని తిరుగు పయనంలో భాగంగా రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. అప్పటికే విమానాశ్రయంలో వేచి ఉన్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కలుసుకొని అభివాదం చేస్తూ ఘనంగా వీడ్కోలు పలికారు.

## విరూపాక్షి మారెమ్మకు ప్రత్యేక పూజలు



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని విరూపాక్షి మారెమ్మ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలుఅభిషేకాలు నిర్వహించారుఅమ్మవారిని గంధం కుంకుమవివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో పుష్పాలతో విశేషంగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాన్ని దర్శించారు మహిళలు ఆలయ ఆవరణలో దీపాలను వెలిగించారు. అనంతరం ఆలయ కమిటీ వారు తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు.

## సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** దొరవారి సత్రం మండలం మిన మలమూడి గ్రామానికి చెందిన బండి సందీప్ కు శుక్రవారం తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి, చేతుల మీదుగా ఆంధ్ర రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు సహాయ నిధిక్రింద .6లక్షల రెండువేల నాలుగు వందల నలబై ఆరు రూపాయల చెక్కు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మిన మల మూడి రవిరెడ్డి, తనియాలి రవి నాయుడు, వేనాటి జనార్ధన్ రెడ్డి, చిట్టేటి పేరుమాళ్, నాప ముని రాజ, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి నివేదిక



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** రాయలసీమకే తల మాణిక మైన సిమ్స్ హాస్పిటల్‌ని ఇనెస్టుట్ పార్ నేషనల్ ఇంపార్టెంట్స్ కింద పరిశీలించాలని శుక్రవారం తిరుమలకి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి టీటీడి ధర్మకర్త మండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి నివేదిక ఇవ్వడం జరిగింది.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



**గుడిపాల, మేజర్ న్యూస్:** పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని డాక్టర్ రష్మిత తెలిపారు. శుక్రవారం ఏఎల్‌పురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగాడాక్టర్ రష్మిత మాట్లాడుత ఎంతోప్రతిష్టాత్మకంగా ప్రభుత్వంచేపట్టిన కార్యక్రమం ఉచిత వైద్య సేవకార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామానికి ప్రతి గడప గడపకు వైద్యుల పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రతి రోగులకు ఉచితవైద్య పరీక్షలు అందించడం జరుగుతుందని డాక్టర్ రశ్మిత తెలిపారు. గర్భవతులు మంచి పౌష్టికాహారాన్ని తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంవంతంగా ఉంటారని గర్భవతులకు డాక్టర్ రష్మిత సూచించారు వేసవి సంభవించడంతో ఎక్కువగా పదార్థాలను సేవించడం ఆరోగ్యానికి మంచిదని ఆమె తెలిపారు.ఆరుబయట పనిచేసే కూలీలు ఎండకు ముందే ఇళ్లకు చేరుకోవాలని ఆమె తెలిపారు.ఎండలో ఎక్కువగా శ్రమిస్తే వడదెబ్బ వచ్చే ప్రమాదం ఉందని వడదెబ్బను దృష్టిలో ఉంచుకొని పనులు చేసుకోవాలని ఆమె సూచించారు. శరీరంలో ఎటువంటి జబ్బు సంభవిస్తే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరీక్షలు చేయించుకోవాలని రోగులకు సూచించారు. బిపి, షుగర్,థైరాయిడ్, వంటి రోగులకు పరీక్షలు నిర్వహించి వైద్యుల సలహాల ద్వారా, మందులు సక్రమంగా వాడితే వాటినిజయించవచ్చని డాక్టర్ తెలిపారు. నడవలేని పరిస్థితిలో తమ ఇంటి వద్దనే వైద్యం అందించడం జరుగుతుందని డాక్టర్ రష్మిత తెలిపారు. వేసవికాలంలో ఎక్కువ నీరు త్రాగాలని ప్రజలకు సూచించారు. ఏ ఎల్ పురం గ్రామంలో ఓపి ద్వారా 70 మంది నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రష్మిత, శ్రీలక్ష్మి,హైమావతి, సుమతి, స్వర్ణ,ఆశ,కర్లేనా, రీటా, సోమశేఖర్, 104 సిబ్బంది ప్రవీణపాల్గొన్నారు.

## శ్రీసిటీలో 'ఓజెఐ ఇండియా' ప్యాకేజింగ్ పరిశ్రమ ప్రారంభం

**పిచ్చాటూరు, మేజర్‌న్యూస్:** అట్ట పెట్టెలు, ఇతర ప్యాకేజింగ్ వస్తువుల తయారీలో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఓజెఐ గ్రూప్ అనుబంధ సంస్థ ఓజెఐ ఇండియా ప్యాకేజింగ్ ప్రైవేట్ లిమిటెడ్ నూతన పరిశ్రమకు శుక్రవారం శ్రీసిటీలో ప్రారంభోత్సవం జరిగింది. కంపెనీ కస్టమర్లు, సరఫరాదారులు, ఇతర ప్రతినిధుల సమక్షంలో చెన్నైలోని జపాన్ కాన్సుల్ జనరల్ మునియో తకాహషి, ఓజీ హోల్డింగ్స్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ గ్రూప్ సీఈఓ హిరోయుకి ఇసోనో, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఓజీ ఇండియా ప్యాకేజింగ్ సీఈఓ యోషియుకి కురహషి లాంఛనంగా రిబ్బన్ కత్తరించి కంపెనీని ప్రారంభించారు. దేశంలో ఇది 5వ ప్లాంట్ కాగా, దక్షిణ భారతదేశంలో అతి పెద్దది. ఈ సందర్భంగా హిరోయుకి ఇసోనో మాట్లాడుతూ, ఓజెఐ సంస్థ ప్రపంచవ్యాప్త వృద్ధి ప్రణాళికలో భారతదేశం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. సుస్థిరత, ఆవిష్కరణల ద్వారా నిర్మించిన ఈ శ్రీసిటీ ప్లాంట్, దక్షిణ భారతదేశ ప్యాకేజింగ్ అవసరాలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. ప్లాంట్ నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయడంలో శ్రీసిటీ సహకారాన్ని ఆయన అభినందించారు. యోషియుకి కురహషి మాట్లాడుతూ భారత్‌లో ఓజీ ప్రయాణాన్ని, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. గ్రూప్ విస్తరణ జపాన్-భారత్ సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని మునియో తకాహషి వ్యాఖ్యానించారు. ప్రాంతీయ వృద్ధిని ప్రోత్సహిస్తూ ప్యాకేజింగ్ రంగంలో తనదైన ముద్ర వేస్తున్న కంపెనీ సామర్థ్యాన్ని ప్రశంసించారు. భారతదేశంలో రెండవ అతిపెద్ద జపనీస్ టౌన్‌షిప్ హోదాతో పాటు భారత్-జపాన్ వ్యాపార సంబంధాల మెరుగుకు కృషి చేస్తోందని శ్రీసిటీని కొనియాడారు. భారత ప్రధాని వ్యాఖ్యలను ఉటంకిస్తూ, ఆంధ్రప్రదేశ్‌ను ప్రముఖ తయారీ హబ్‌గా మార్చడంలో శ్రీసిటీ కీలకంగా మారిందని పేర్కొన్నారు. ఓజెఐ ఇండియా బృందాన్ని డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి అభినందించారు. ఓజెఐ ప్లాంట్ ఏర్పాటు శ్రీసిటీలో అభివృద్ధి చెందిన బలమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను ప్రతిబింబిస్తుందని చెప్పారు. నూతన పరిశ్రమతో ఇక్కడ సరఫరా గొలుసు సామర్థ్యం మెరుగుపడుతుందని, ఇతర పరిశ్రమల ప్యాకేజింగ్ అవసరాలు తీరుతాయన్నారు. శ్రీసిటీ పారిశ్రామిక కుటుంబంలో మరో ప్రముఖ సంస్థ చేరడం పట్ల గర్విస్తున్నాము అన్నారు. శ్రీసిటీలో 43 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటైన అత్యాధునిక ఓజీ ఇండియా ప్లాంట్, 100 మిలియన్ల వార్షిక సామర్థ్యంతో అట్ట పెట్టెలు, ఇతర ఉపకరణాలు తయారు చేస్తుంది. దక్షిణ భారతదేశ డిమాండ్ మేరకు ఉత్పత్తులు అందిస్తుంది.

## ట్రాక్టర్ బోల్తా ... 22 మందికి గాయాలు





**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** మండలంలోని పొదలపల్లి వద్ద శుక్రవారం మధ్యాహ్నం ట్రాక్టర్ బోల్తా పడడంతో 22 మందికి గాయాలు అయ్యాయి. అందులో ఆరుగురికి తీవ్ర గాయాలు అయినాయి. వీరికి ఎస్ఆర్ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స చేసి అనంతరం 108 వాహనాల ద్వారా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానికుల కథనం మేరకు వెదురుకుప్పం మండలం యనమల మంద గ్రామానికి చెందిన వారు గంగాధర్ నెల్లూరు మండలం బాలగంగానపల్లెలో ఒక చావు కు ట్రాక్టర్‌లో దాదాపు 30 మంది పైగా వెళ్లి తిరిగి వస్తుండగా శుక్రవారం పోదల పల్లె వద్ద మలుపు తిరిగే సమయంలో ట్రాక్టర్ ను అదుపు చెయ్య లేకపోవడంతో ట్రాలీ బోల్తా పడింది. బోల్తా పడిన శబ్దం గాయపడిన వారి అరుపులతో పరిసర గ్రామాల్లోని ప్రజలు సంఘటన స్థానానికి వచ్చి విషయాన్ని 108 కి చేరవేశారు. అనంతరం వేరే వాహనాలతో ఎస్ఆర్ పురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స చేశారు. ఎస్ఆర్ పురం వైద్యాధికారి డాక్టర్ గిరి వైద్య సిబ్బంది గాయపడిన వారికి వైద్య సేవలు అందించారు. సమాచారం అందుకున్న తహసిల్దార్ లోకనాథ పిళ్ళై ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకొని సహాయ,సహకారాలు అందించారు. విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆరు 108 వాహనాలు సకాలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చేరుకొని గాయపడిన 22 మందినీ మెరుగైన వైద్యం కోసం చిత్తూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు:** గతంలో మండలంలో రోడ్డు ప్రమాదాలు జరిగితే 108 వాహనం కోసం గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి. అయితే నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పలుమార్లు జడ్పీ సమావేశాల్లో, అసెంబ్లీలో నియోజకవర్గంలో అందుబాటులో 108 వాహనాలు లేవని 108 సర్వీసులు మాకు అవసరమని పదే పదే చెప్పడంతో శుక్రవారం జరిగే రోడ్డు ప్రమాదానికి సకాలంలో ఒకటి రెండు కాదు ఏకంగా ఆరు 108 వాహనాలు అందుబాటు లోకి వచ్చి దాదాపు 22 మందికి వైద్య సేవలు అందించి మెరుగైన వైద్యం కోసం సకాలంలో చిత్తూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. 108 వాహనాల జోరు చూసి న ప్రజలు డాక్టర్ థామస్ ను అభినందించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రపంచ డౌన్స్ సింద్రోమ్ దినోత్సవం



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డాక్టర్ బాలకృష్ణ నాయక్) ఇన్‌ఛార్జ్ మెడికల్ సూపరింటెండెంట్ (డాక్టర్ మధుసూదన్) ఆధ్వర్యంలో హాస్పిటల్‌లోని పీడియాట్రిక్స్ విభాగంలోని భవనంలో ప్రపంచ డౌన్స్ సింద్రోమ్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ, డౌన్స్ సింద్రోమ్ పిల్లల సంరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. డౌన్స్ సింద్రోమ్ పిల్లలకు అవసరమైన వైద్య పునరావాస సేవలను అందించడానికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ డౌన్స్ సింద్రోమ్ పిల్లల తల్లిదండ్రులు నిరాశ చెందకుండా, వారికి సరైన శిక్షణ సంరక్షణ అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులకు డౌన్స్ సింద్రోమ్ గురించి అవగాహన కల్పించారు. డౌన్స్ సింద్రోమ్ పిల్లల సంరక్షణకు సంబంధించిన సమాచారం సలహాలు అందించారు.పీడియాట్రిక్స్ హెచ్‌ఓడీ డాక్టర్ మనోహర్ డౌన్స్ సింద్రోమ్ గురించి అవగాహన కల్పించారు. డౌన్స్ సింద్రోమ్ యొక్క లక్షణాలు, కారణాలు నిర్వహణ గురించి వివరించారు పీడియాట్రిషియన్ డాక్టర్ ప్రదీప్, మేనేజర్ డాక్టర్ గుణశేఖర్, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ ఝాన్సీ రాణి, సైకాలజిస్ట్ డాక్టర్ సుప్రజా దేవి, ఆడియాలజిస్ట్ డాక్టర్ దీప్తి, స్పెషల్ ఎడ్యుకేటర్ సరస్వతి, చైతన్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎర్రమట్టి తరలిస్తున్న టిప్పర్ స్వాధీనం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని ఆలతూరు పంచాయతీ పరిధిలో ఉన్న లక్ష్మీపురం గ్రామంలో అనుమతి లేకుండా టిప్పర్ల ద్వారా ఎర్రమట్టిని తరలిస్తుండగా రెవిన్యూ అధికారులు తాసిల్దారు నాగరాజు సీట్ చేసినట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అనుమతి లేకుండా ఎర్రమట్టి తరలిస్తుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## శివయ్య సేవలో ఏపీ హైకోర్టు రిజిస్ట్రార్



**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు రిజిస్టర్ విజిలెన్స్ ఎఫ్ఎసి వి.శ్రీనివాస శివరాం కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు. వారిని దేవస్థానం ప్రోటోకాల్ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసున్నాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి 12 వ అడిషనల్ డిస్టిక్ జడ్జి శ్రీనివాస్ నాయక్. సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి. టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్, ఏపీఆర్వోలు. ఆలయ అధికారులు. సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన తిరుమల టిడిపి అధ్యక్షుడు రాజు యాదవ్



**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి దర్శనార్థం కుటుంబ సమేతంగా విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని తిరుమల టిడిపి అధ్యక్షుడు రాజు యాదవ్ కలిశారు. తిరుమల కొండపై నెలకొన్న పలు సమస్యలపై ఆయనకు విన్నవించారు. పద్మావతి అతిథి గృహం వద్ద పోలీసులు అనుమతించకపోవడంతో వెలుపలే ఉన్న ఆయనను చూసి ముఖ్యమంత్రి కాన్వాయ్ అపి వెలుపలకు వచ్చి పార్టీ కార్యకర్తలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లిఖిత పూర్వకంగా ఇచ్చిన అర్జీలను స్వీకరించారు. సమస్యలను టిటిడి అధికారులకి చెప్పి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# తిరుమలలో అన్నప్రసాదాలు వడ్డించిన ముఖ్యమంత్రి, కుటుంబసభ్యులు



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనానంతరం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ సందర్భంగా భక్తులతో మాట్లాడుతూ టీటీడీ అందిస్తున్న సౌకర్యాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. సౌకర్యాలు అద్భుతంగా ఉన్నాయని భక్తులు ముఖ్యమంత్రి వద్ద సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం భక్తులతో కలిసి ఆయన భోజనం చేశారు. తమ మనువడు నారా దేవాన్ష్ 11వ పుట్టినరోజు సందర్భంగా తిరుమలలో ఒక్క రోజు అన్నప్రసాదానికి అయ్యే రూ.44లక్షల ఖర్చును ఆన్‌లైన్ ద్వారా విరాళంగా అందించారు.





# జాతరలో అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట పడేనా..!

(మొదటిపేజీ తరువాయి)

స్థానిక పోలీసులకు తలకు మించిన భారమనే చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో పోలీసులు దేవాదాయశాఖ ఇచ్చే నిధులకు తోడు రక రకాల మార్గంలో అదనపు నిధులు సమకూర్చుకొంటూ వచ్చే వారికి సౌకర్యాలు కల్పిస్తారు. దీంతో ఇప్పటి వరకు పోలీసులుఅడ్డదారుల్లో నిధులు సమకూర్చుకోవడంతో అసాంఘిక శక్తులకు ఊతమిచ్చినట్లుగా ఉండేది. దీంతో జాతర గ్రామంలో జూదం, అన్ని రకాల అసాంఘిక కార్యకలాపాలు నెలవుగా మారేది. జాతర గ్రామంలో ఏ సందు గొందుల్లో చూసినా అసాంఘిక కార్యకలాపాలు పుష్కలంగా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంటాయి. జూదం, నంబర్లాట, బిళ్లాట ఇలా అన్ని రకాల జూదాలు దర్శనమిస్తాయి. జూదంలో ఇక్కడ జాతరకు వచ్చే భక్తులు పెద్ద మొత్తంలో నగదు పోగొట్టుకుని ఒట్టి చేతులతో తిరిగి వెళుతుంటారు. స్థానికులైతే ఎలాగోల స్వస్థలాలకు చేరుతుంటే దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఇక్కడ జూదంలో సర్వం కల్పోయి తీవ్ర ఇబ్బందులు పడిన సందర్భాలు ఉన్నాయి. ఇక్కడ చోటు చేసుకునే మోసాలపై పోలీసులకు ఫిర్యాదు చేసినా జూదం నిర్వాహకుల నుంచి పెద్ద మొత్తంలో మామూళ్లు వసూలు చేసుకునే పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరించేవాళ్లు. దీంతో ఇక్కడ దోపిడీకి గురైన వ్యక్తులు పోలీసులను ఆశ్రయించకుండానే వెళ్లిపోయేవారు. అయితే ఈ సారి జాతర గ్రామంలో అసాంఘిక కార్యక్రమాలకు చోటు ఉండ కూడదంటూ ఎంఎల్ఏ సునీల్‌కుమార్ జాతర సమీక్షా సమావేశంలో అధికారులకు సూచించడంతో చర్చనీయాంశంగా మారింది. దీనికితోడు గూడూరు నియోజకవర్గం అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారడంతో జిల్లా ఎస్‌పి కూడ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. పట్టణాల్లో కార్డెన్ సెర్చ్ మామూలే అయినప్పటికీ నియోజకవర్గ కేంద్రంలో ఇప్పటికే పలుమార్లు నిర్వహించేలా సూచనలు ఇవ్వడంతో పాటు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెల్సింది. నూతనంగా వచ్చిన డిఎస్‌పి సైతం నియోజకవర్గ పరిధిలో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎస్‌పి ఆదేశానుసారం అసాంఘిక శక్తులకు హెచ్చరికలు పంపుతున్నారు. రాత్రి సమయాల్లోనూ విధులు నిర్వహిస్తూ అసాంఘిక శక్తుల్లో అలజడి రేపారని చెప్పవచ్చు. పట్టణంతోపాటు, జాతీయ రహదారి వెంబడి ప్రత్యే నిఘా ఏర్పాటు చేస్తూ అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి చర్యలు తీసుకోవడం విశేషం. ఈ నేపథ్యంలో ప్రతిష్టాత్మక పోలేరమ్మ జాతరలో గతంలో మాదిరి సాంఘిక కార్యకలాపాల చోటు చేసుకుంటాయా లేక పోలీసు ఉన్నతాధికారుల సూచనలతో పకడ్బందీ ఏర్పాట్లతో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుని మన్ననలు అందుకుంటార చూడాల్సి ఉంది.

# వ్యవసాయ రంగంలో యంత్రాలు గోల్.. మాల్..



(మొదటిపేజీ తరువాయి)

చివరి రెండేళ్లలో వ్యవసాయ యంత్ర పరికరాలను పంపిణీ చేసింది. అయితే రైతుల పేరిట వైసీపీ నేతల అనుచరులకే పెద్దఎత్తున లబ్ధి చేకూరిందన్న ఆరోపణలు అప్పట్లోనే పెద్ద ఎత్తున వెల్లువెత్తాయి. నాడు వ్యవసాయశాఖ ఈ ఆరోపణలు పట్టించుకోలేదు. అసలు రైతులే కాని వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేసి అడ్డగోలుగా ప్రభుత్వ ధనాన్ని దోచిపెట్టారని విమర్శలు కూడా వెల్లువెత్తాయి. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వ్యవసాయ శాఖలో జరిగిన అవకతవకలపై విచారణకు ఆదేశించింది. అయితే ప్రభుత్వ ఆదేశాలపై వ్యవసాయ శాఖలో స్పందన లేదని రాయితీ యంత్రాల పరికరాల పంపిణీలో జరిగిన అవక తవకల వెలికితీతపై జరుగుతున్న విచారణలో తేటతెల్ల మవుతోంది. తూతూ మంత్రంగా జతువుతున్న ఆడిట్ నివేదికలను కూడా బహిర్గత పరచకుండా గోప్యత పాటిస్తుండటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వంలో అనర్హులు కూడా ఈవ్యవహారం లబ్ధిపొంది దర్జాగా తెల్లటి కద్దరు చొక్కాలు వేసుకొని మూడు పువ్వులు ఆరు కాయలుగా వాళ్ళు తమ జీవితాన్ని దర్జాగా అనుభవిస్తున్న వారిపై చర్యలు లేకపోగా వ్యవస్థలో జరిగిన అవక తవకలను చోద్యం చూడడాన్ని పలువురు తప్పుబడు తున్నారు.రైతుల పేరిట తీసుకున్న వాటిలో కొన్ని యంత్రాలను ఏకంగా అమ్మేసుకున్నారు.. వీటిని గుర్తించాలి రైతులకు రాయితీపై యంత్రాలను ప్రభుత్వాలు అందిస్తుంటాయి. అయితే గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అరకొరగా జారీ చేసిన యూనిట్లలోనూ అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయి. తొలి మూడేళ్లు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ ఊసెత్తని ప్రభుత్వం చివరి రెండేళ్లలో యూనిట్లు అందించడానికి మార్గదర్శకాలు జారీ చేసింది. అయితే ఆ పరికరాలు అందుకున్నది రైతు లంటే పప్పులో కాలే సినట్లే అని చెప్పాలి. రైతు సేవా కేంద్రాల వద్ద ఉండాల్సిన యూనిట్ల యంత్ర పరికరాలు ఇప్పటికీ వైసీపీ నేతల అనుచరుల ఇళ్ల వద్దనే ఉన్నట్లు అధికారుల పరిశీలనలో తేలినట్లు సమాచారం. రైతులకు మేలు చేసే పేరిట ఈ రాయితీలను కూడా వైసీపీ నేతాగణం అనుచరులకే దోచి పెట్టిందని అప్పట్లో టీడీపీ ఆరోపించింది. ఈ రాయితీ యంత్రాల యూనిట్లలో జరిగిన కిరికిరికి సంబంధించి విచారణకు గతేడాది జూలైలోనే కూటమి ప్రభు త్వం ఆదేశించింది. కానీ ఇప్పటి వరకు దానిపై పురోగతి ఏమిటనే దానికి వ్యవసాయశాఖ నుంచి సమాధానమే లేదు. యంత్రపరికరాలను రైతు సేవా కేంద్రాలలో ఉంచాలన్నది గత ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శ కాల్లోనే ఉంది. ప్రభుత్వం మారినా ఆ ఆదేశాలు అమలు కాకపోగా ఇళ్ల దగ్గర కు వెళ్లి అధికారులు ఆడిట్ నిర్వహిం చడం ఏమిటన్నది తెలియాలి. ఈ ఆడిట్ నివేదికలను బహిర్గతం చేయడంలో గోప్యత పాటించడంతో పాటు ప్రభుత్వానికి నివేదికలు సమర్పించడంలో నూ వ్యవసాయశాఖ తీరుపై విమర్శలు వస్తున్నాయి. ప్రజాధనాన్ని ఇష్టారీతిన వైసీపీ తన అనుయాయులకు దోచిపెట్టినా వారిపై చర్యల విషయంలో ఇప్పటికీ మీన మేషాలు లెక్కిస్తుండడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాయితీ యంత్రాల యూనిట్ల విషయంలో జారీ చేసిన మార్గ ˊర్శకాలలో ఒక్కటంటే ఒక్కటి కూడా అమలు చేయలేదు. రైతులకు వ్యక్తిగతంగా రాయితీ యంత్రాలను 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం అందించింది. అయితే వైసీపీ ప్రభుత్వం ఈ మార్గదర్శకాలకు తిలోదకాలిచ్చింది. గ్రూపులకు యంత్రపరి కరాల యూనిట్లు ఇచ్చేలా వైసీపీ ప్రభు త్వం నిర్ణయించింది. ఈ మేరకు మార్గదర్శకాలను జారీ చేసింది. అయితే రాయితీ పరికరాల జాబితాలో ట్రాక్టర్ లేకపోవడంపై రైతుల నుంచి వ్యతిరేకత వచ్చింది. దీంతో దానిని తిరిగి జాబితాలో చేర్చారు. ఆ తర్వాత రాయితీ విష యంలో అస్పష్టత, యంత్రాలను అందించే కంపెనీల ఎంపికలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఒక్కో యూనిట్‌కు లక్షల రూపాయలు వెచ్చించి యంత్రా లను అందించారు . ఇందులో 50 శాతం బ్యాంకు రుణం కాగా, 40 శాతం ప్రభుత్వమే రాయితీ ఇవ్వగా, మిగిలిన పది శాతం ఆయా గ్రూపు సభ్యులే భరించాలి. సదరు యూనిట్లను రైతు సేవా కేంద్రాలలో ఉంచి అవసరమైన రైతులకు నామమాత్రపు అద్దెకు ఇవ్వాలి. ఇందుకు ఎంతమంది రైతులు వాటిని వాడుకున్నారనే అంశంతో పాటు ఎప్పటికప్పుడు రికార్డులు కూడా నిర్వహిం చాలి. వసూలు చేసిన అద్దె విషయంలో కూడా పూర్తి పారదర్శకత ఉండాల న్నది నిబంధన విధించారు. మొత్తమ్మీద ప్రతి దశలోనూ అస్తవ్యస్తంగా ఈ ప్రక్రియను గత ప్రభుత్వం నడిపింది అయితే ఆయా యూనిట్లలో దాదాపు సగం చోట్ల ట్రాక్టర్లు లేకుండానే మమ అనిపించారు. కనీసం వీటి ఎంపిక అయినా పారదర్శకంగా జరిగిందంటే దాదాపు 50శాతం యూనిట్లు సేద్యంతో ఏ మాత్రం సంబంధం లేని వైసీపీ నేతల అనుచరగణం వద్దనే ఉన్నాయి. రైతుసేవా కేంద్రాల వద్దే పరికరాలను ఉంచాలనే నిబంధనకు పాతరేసి సొంత ఆస్తిలాగా తమ ఇళ్ల వద్దే ఉంచుకున్నారు. చిన్న, సన్నకారు రైతులకు యంత్రాల అవసరమొస్తే వారి ఇళ్ల ముందు పడిగాపులు కాసే పరిస్థితి తీసుకొచ్చారు. రైతులపై కూడా పార్టీ ముద్ర వేసి రాయితీ యంత్రాల ఫలాలకు దూరం చేశారు.



జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## గురుకుల ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి




**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతంలో ఉన్న అంబేడ్కర్ గురుకుల పాఠశాల ఇన్ చార్జీ ఫ్రిన్సిపాల్ గురు ప్రసన్న పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంగాల నానాయకులు టి. సూర్య, నాగరాజు, నరేంద్ర, శుక్రవారం డిమెండ్ చేశారు. ఈ సందర్భంగా సూర్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో గురుకుల పాఠశాలలు ఉన్నాయని కాని సూళ్లూరుపేటలో ఉన్న గురుకుల పాఠశాలలో గురువారం ఒక మ్మాయి తన గాజులను పాడి చేసుకొని మింగడంతో ' ఆ అమ్మాయి ఆసుపత్రిలో చర్చించారు. ఇంత జరుగుతున్న అక్కడ అన్న సిబ్బంది ఏమి చేస్తున్నారని. అన్నారు. అదే విధంగా గతంలో కూడా భా లికల దగ్గర పనులు చేపించడం మంచి పద్ధతి కాదని అన్నారు. తక్కువ తినండి ఎక్కువ చదవండి అనే విధానంతో ' వరుస సంఘటనలు జరుగుతున్న జిల్లా మంత్రాంగం మాత్రం నిమ్మ కు నీరెత్తినట్లు వ్యవహారించడం సరికాదని న్నారు. ఆమె పై చర్యలు చేపట్టుక పోతె దశల వారిగా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## కబ్జా కోరల్లో మేలు పట్ల చెరువు.. పట్టించుకోని రెవెన్యూ అధికారులు



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలో కోట్ల విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని గతంలో కూడా అనేకసార్లు రెవిన్యూ అధికారులు దృష్టికి తీసుకుని వచ్చామని అయినా ఎలాంటి స్పందన లేదని జిల్లా ఎస్సీ సెల్ మోర్చా అధ్యక్షులు నరసింహులు శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఆయన మాట్లాడుతూ పట్టణ పరిసర ప్రాంతంలో ఉన్న మేలుపట్ల చెరువు రెవెన్యూ లెక్కల ప్రకారం105 ఎకరాలు కలిగి ఉన్నదనిఈ చెరువుకునాలుగు వైపులా రోడ్లు కలవని ప్రస్తుతం రోడ్లకు ప్రక్కన ఉన్న చెరువు భాగం దాదాపుగా నాలుగు వైపులా 15 నుండి 25 ఎకరాల వరకు ఆక్రమణదారులు ఆక్రమించుకుని ఆ చెరువు భూమిలో ప్రహరి గోడలు కడుతున్నారు ఈ విషయమై పలుమార్లు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందన లేదన్నారు ఇప్పటికైనా ఈ విషయంపై కలెక్టర్ గాని ఆర్డిఓ గానిసంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి ఈ ఆక్రమణలు వెలికి తీసి ప్రభుత్వ భూములైన చెరువులను కాపాడాలని కోరుచున్నామన్నారు ఆక్రమణదారులు రెచ్చిపోయి చెరువులను ఆక్రమించుకుంటూ పోతే రైతులు కూడా రాబోయే రోజుల్లో ఎలాంటి నీటి సౌకర్యం లేకుండా వలసలు వెళ్లే రోజులు దాపురిస్తాయి అన్నారు.

## శ్రీకాళహస్తి డాక్టర్స్ వింగ్ ప్రెసిడెంట్‌గా శంకరయ్య

**శ్రీకాళహస్తి. మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డిని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ డాక్టర్స్ వింగ్ అధ్యక్షులుగా నియమితులైన శంకరయ్య తన అనుచరులతో కలిసి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బియ్యపు మధుసూదన్ రెడ్డికి సాలువ కప్పి,గజమాల వేసి పుష్పగుచ్చం అందజేసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పటాన్ ఫరీద్, మాజీ దేవస్థానం బోర్డు మెంబర్ మున్నా రాయల్, సుధాకర్, రాజా,శేఖర్, సురేష్, రాజేంద్ర, సుభాష్, మేరమ్మ, రవణమ్మ,మునస్వామి, అజయ్, చందు తదితరులు పాల్గొన్నారు.



## కవిత్వం సమాజాన్ని ప్రతిబింబించాలి




**పలమనేరు, మేజర్ న్యూస్:** కవిత్వం సమాజాన్ని ప్రతిబింబించాలని ప్రముఖ రచయిత జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి అన్నారు. శుక్రవారం తెలుగు సాహిత్య సాంస్కృతక సమితి ఆధ్వర్యంలో కళామందిరంలో ప్రపంచ కవితా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సామాజిక సమస్యలను కవులు ఎత్తి చూపాలన్నారు. కవిత్వం ద్వారా భాషను కూడా కాపాడుకోవడానికి కృషి చేయాలని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి. తులసినాథం నాయుడు సూచించారు. కవులు తమ కవితలను వినిపించారు. కార్యక్రమంలో మాధవరెడ్డి, చంద్రశేఖరయ్య, పలమనేరుబాలాజీ,సంస్థ కార్యదర్శి పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## 23వ తేదీ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహణ

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** శ్రీ జైన్ సంఘం, చిత్తూరు ఎస్.వి.అరవింద్ ఐ హాస్పిటల్, తిరుపతి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఈ నెల 23వ తేది ఆదివారం ఉదయం 7.00 గంటల నుండి 10.00 గంటల వరకు స్థానిక "శ్రీ జైన్ ప్రార్ధన మందిరం" రాములగుడి వీధి నందు "ఉచిత కంటి వైద్య శిబిరం" నిర్వహించబడును అని జైన్ సంఘం ప్రతినిధి సుభాష్ జైన్ తెలిపారు. ఈ శిబిరములో తిరుపతిలోని ఎస్.వి. అరవింద్ ఐ హాస్పిటల్ డాక్టర్లచే కంటి పరీక్షలు నిర్వహించబడును. ఆపరేషన్కు ఎన్నికైన వారికి ఆపరేషన్ ఖర్చులు, భోజన వసతి, తిరుపతికి రానుపోను చార్జీలు, ఉండడానికి స్థలము అన్ని ఉచితంగా ఏర్పాటు చేస్తామన్నారు. ఆయన మాట్లాడుతూ ఇకపై ప్రతి నెల ఆఖరి ఆదివారమున స్థానికి శ్రీ జైన్ ప్రార్థనా మందిరము నందు ఉచిత కంటి పరీక్షలు ఆపరేషన్ నిర్వహిస్తామన్నారు. ఈ సదవకాశము పురప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు సంప్రదించండి సుభాష్ జైన్ - 9440631204, 8555036396, కంటి పరీక్షకు వచ్చు వారుక తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొనిరావలయును. గత నెల 68 మందికి ఆఫరేషన్ జరిగినవారికి ఈ నెల 23వ తేది రివ్యూ చెకప్ చేయబడును.

## గిరిజనులు మురికివాడలో నివాసమా



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట మునిసిపాలిటీ లోని 18వ వార్డు భూపయ్య కాలనీ గిరిజన కాలనీలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి.నాగరాజు గురువారం సాయంత్రం 6 గంటలకు పర్యాటించారు. అనంతరం ఆయన కాలనిలో ప్రతి వీధి పరిచీలించి అక్కడ గిరిజనులు నివసిస్తున్న ఇళ్లలో మురికి నీరు నిలవ ఉండడంతో వెంటనే బీచింగ్ పౌడర్ తెప్పిచ్చి ఆ మురికి నుంచి ప్రజలకు రోగాలు ప్రబలకుండా నీటిపై బ్లీచింగ్ చల్లారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపయ్య కాలనీలో గిరిజనులు అభివృద్ధికి దూరంగా ఉన్నారని జీవన ఉపాధి చేసుకోవడానికి పనులు లేక పట్టణంలోని ఇళ్లలో ఆడవారు పాచి పని మగవాళ్ళు ఎదో ఒక కూలి పని చేసుకుంటూ 50 సంవత్సరముల నుండి జీవనం సాగిస్తూ వస్తున్న గిరిజనులు ఏన్ని సమస్యలతో ఇబ్బంది పడుతున్నారో తెలుసుకుని సమస్యలను పట్టించుకోవాల్సిన అధికారులు అక్కడ ఉన్న మురికి నీరు పోవడానికి ఏర్పాట్లు కూడా చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు.మురికి నీరు నిలవ ఉండడంతో విపరీతంగా దోమలు పెరిగి గిరిజనులపై దాడి చేయడం వల్ల అక్కడ ఉన్న గిరిజనులు రోగాల బారిన పడుతున్నారని వెంటనే భూపయ్య కాలనీలో మురుకు నీరు పోవడానికి కాలువలు రోడ్లు ఏర్పాటు చేయాలని లేని పక్షంలో పోరాటాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం స్థానిక నాయకులు శివకవి.ముకుందా,భుపయ్య కాలనీ స్థానిక నాయకులు వీరయ్య,అంకయ్య,కృష్ణ,శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం సుచి సంస్థ ధ్యేయం

**యాదమరి మేజర్‌న్యూస్ :** ఆరోగ్యమే మహాభాగ్యమని సుచి స్వచ్ఛంద సేవ సంస్థ అధినేతలు పాల్ విజయ్ కుమార్ గ్లోరీ విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం జోడి చింతల సుచి స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపు కు వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదమరి మండలం నందు గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోగ్యంగా జీవించాలని సుచి సంస్థ ఈ యొక్క మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. డాక్టర్ కవినిల మాట్లాడుతూ పేదల కు సేవ చేయడం కోసమే నేను డాక్టర్ గా చదివాను అన్నారు. ఈ మెడికల్ క్యాంప్ న కు సుమారు 110 మంది పాల్గొన్నారు వీరికి మందులు మాత్రలు ఇవ్వడం జరిగింది ఈకార్యక్రమంలో సిఎంసి సిబ్బందులు. క్రిస్ మేరి మోన్స్. అంజలి బెన్ని. పేర్సస్ యోహాన్. ప్రీత .ఆలం జోసఫ్ .వింజం ధరణి కుమార్. శుచి పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం తేవాలి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ర రాష్ట్రంలో వ్యవసాయ కూలీలు అభివృద్ధికి సమగ్ర చట్టం తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తిరుపతి జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్లో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన దడాల సుబ్బారావు మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రోజువారి వేతనం రూ.300 కాకుండా రూ.600 చెల్లించాలని కోరారు. సాగు భూములు పంపిణీ చేయాలనీ, పట్టాలు ఇవ్వాలనీ, కూటమి ప్రభుత్వం ప్రకటించిన విధంగా మూడు సెంట్లు ఇంటి స్థలం కేటాయించి పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంటి నిర్మాణానికి 5 ఐదు లక్షలు ఇవ్వాలని సూచించారు. గత ప్రభుత్వంలో ఫ్రీ హోల్డ్ భూములలో జరిగిన అక్రమాలను బయటపెట్టి, అక్రమార్కులపై ల్యాండ్ గ్రాబింగ్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలని కోరారు.

**నూతన జిల్లా కమిటీ ఎన్నిక ....**

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తిరుపతి జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దండాల సుబ్బారావు తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా తలారి బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా దాసరి జనార్ధన్, ఉపాధ్యక్షులుగా కే గురవమ్మ, ఎన్ రమణయ్య, వందవాసి నాగరాజు, కార్యదర్శులుగా ముత్యాలయ్య, రాజగోపాల్, రామచంద్రారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా సుబ్బమ్మ, నారాయణ, శంకరయ్య, తిరుపాలు, సుబ్బయ్య, కత్తి గురవయ్య, బాల గురవయ్య, వెంకటయ్య, కృష్ణయ్య, రమణయ్య శ్రీనివాసులు, హరి, అముదా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సుబ్బారావు ప్రకటించారు.

## మాలలు కులగణన ప్రకారం సమన్యాయం చేయాలి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** రాయలసీమ మాలలు సింహ గర్జన అనుమతి రద్దు చేయడం సరికాదని మాలలు శ్రీకాళహస్తి జేఏసీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు కులగణన ప్రకారం సమన్యాయం చేయకుండా రాజ్యాంగం కల్పించిన హక్కులను హరించడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. విభజన పేరుతో మాలలకు జరిగిన అన్యాయంపై అసెంబ్లీలో గొంతు విప్పకపోతే ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడిస్తామని స్పష్టం చేశారు. శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో మాలల జేఏసీ, జై భీమ్ ఆర్మీ నాయకులు పులి శ్రీకాంత్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలన్నింటికీ సభలు నిర్వహించుకోవడానికి ఇస్తున్న అనుమతిని హక్కుల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న మాలల సింహ గర్జనకు మాత్రం ఎందుకు రద్దు చేశారని నిలదీశారు. విభజనకు సుప్రిం కోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలుగు రాష్ట్రాల్లోనే ఎందుకు హుటాహుటిన అమలు చేయడానికి కారణంపై ప్రశ్నించారు. విభజన అభ్యంతరాలను కేంద్రంలోని పలువురు మంత్రులు, ఎంపీలు కూడా లేవనెత్తిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణాలో ఎస్సీ వర్గీకరణలో సమన్యాయం పాటించారని తెలిపారు. అయితే ఆంధ్రరాష్ట్రంలో మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరించారని చెప్పారు. కులగణన చేసిన తర్వాతే వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన వాటాలు కల్పించాలన్నారు. హక్కులను హరించే క్రిమిలేయర్ ను వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా అసెంబ్లీలో తమ గొంతును వినిపించకపోతే ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడి కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాలల జేఏసీ నాయకులు అల్లం మణి, బీఎస్ఎన్ఎల్ నాగరాజు, చారులత, పోతుల చంద్ర, రాజేంద్ర, కస్తూరయ్య తదితరులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు వీడ్కోలు

**- మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుమల దర్శనార్ధమై విచ్చేసి తిరిగి విజయవాడకు వెళ్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లకు తిరుపతి విమానాశ్రయంలో శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు సాధారంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## రీసెంట్ డిసిప్లినరీ ట్రెండ్స్ ఇన్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సదస్సు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం ఆధ్వర్యం లో రెండు రోజుల జాతీయ సదస్సు "రీసెంట్ డిసిప్లినరీ ట్రెండ్స్ ఇన్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్" అనే అంశం పైన శుక్రవారం సావేరి సమావేశ మందిరం లో ప్రారంభం అయ్యింది.ఈ ఆరంభ సమావేశానికి ప్రముఖ విమర్శకులు ఆచార్య. బి. తిరుపతి రావు ముఖ్య అతిథిగా విచ్చేసి కీలకోపన్యాసం చేశారు.సమకాలీన పరిశోధనా రంగంలో సిద్ధాంతాలను సమన్వయ పరిచి పరిశోధన చెయ్యడం చాలా అవసరం అని తన ఉపన్యాసంలో పేర్కొన్నారు.ఈ సదస్సుకు విశిష్ట అతిథి గా ఆచార్య.మధురాంతకం నరేంద్ర పాల్గొని సామాజిక పరివర్తనకు సాహిత్య రచనలు ఎంతో దోహద పడతాయని పేర్కొన్నారు.ఈ ప్రారంభ సమావేశానికి incharge డీన్ ఆచార్య.విజయలక్ష్మి అధ్యక్షత వహించగా, PM USHA కోఆర్డినేటర్ ఆచార్య వాణి ప్రత్యేక అతిథిగా విచ్చేసి ఆంగ్ల పరిశోధన పత్రిక ద్వారా ప్రచురితమైన సదస్సు యొక్క ప్రత్యేక సంపుటాన్ని ఆవిష్కరించారు.ఈ సమావేశం లో సెమినార్ కన్వీనర్ ఆచార్య.వై. ఎస్.శారద, కో కన్వీనర్ ఆచార్య.నిర్మల ఆంగ్ల బోధన సిబ్బంది పరిశోధక విద్యార్థినులు పాల్గొన్నారు.ఈ సదస్సు PM USHA స్కీమ్ ద్వారా వచ్చిన నిధులతో నిర్వహించడం జరిగింది.